# చుక్కల లోకం ...

## బాల గేయాలు



కూచిమంచి నాగేంద్ర

కూచిమంచి నాగేంద్ర

# నేటి..... మేటి.... విద్యార్థి.....



ఉండాలోయ్.... ఉండాలి.... విద్యార్థులకిదిఉండాలి....
విద్యతోపాటు వినయముండాలి... సజ్జనులతొా సహావాసముండాలి
పెద్దలంటే గౌరవముండాలి... పేదలంటే ఆదరణుండాలి...
// ఉండాలోయ్.... ఉండాలి//

చదువంటే ఇష్టముండాలి కష్టపడేతత్వముండాలి.
కళలపట్ల అభిరుచి ఉండాలి..... కలిమిలేమి తెలిసుండాలి
// ఉండాలోయ్.... ఉండాలి//

పరీక్షలంటే భయముండాలి.. భయాన్ని జయించే తెగువుండాలి
మొదటి స్థానంతనదైవుండాలి.... అందుకు దగ్గ కృషి ఉండాలి.
// ఉండాలోయ్.... ఉండాలి//

గురువుదైవమనేభావనుండాలి...బడినే గుడి అను మనసుండాలి
ఆటలుండాలి... పాటలుండాలి... అన్నింటా అభిరుచిఉండాలి.
// ఉండాలోయ్.... ఉండాలి//

తన ప్రత్యేకత తన కుండాలి... ఉన్నత స్థానం సాధించాలి.

# బాలలం - నేటి బాలలం

బాలలము మేము నేటి బాలలము మేము.
బాలలము మేము - భావి పౌరులము మేము.

గాంది నెహ్రూ వల్లభ పటేలు మాకాదర్సములు.
శాంతి స్నేహం సమభావములే మా ప్రియనెస్తములు.



బైబిలు ఖూరాను భగవత్ గీతలు మాకు సమస్తములు.
కులము మతము భాష భేదములెరుగవు మా మనసులు.

తల్లీ తండ్రి గురువు దైవముచూపినదే బాట.
ఆటలు పాటలు చదువు లందునా అందరిదొక మాట
మా అందరిది ఒకే మాట.

# నెమలి



అడవిలో చెట్టుమీద
అందమైన నెమలి వుంది.
బారెడంత తోకతోటి
వనమంతా తిరుగుతోంది.



సూది వంటి ముక్కు తోటి
కాయ, గింజ కొరకుతోంది.
సన్ననైన గొంతుతోటి
రాగాలను పలుకుతోంది.

కారుమబ్బు కమ్మినపుడు
దాని ఆనందం పట్టలేము.
పురివిప్పి నాట్యమాడ
అందం వెలకట్టలేము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chukkala+Lokam**

* * *